# ఒకని యొక్క గుర్తింపు

## Self Identity

**పాఠ్యోద్దేశము** : లోక సంబంధమైన పదవులు మరియు ఆస్తిపాస్తుల నుండి వేరు చేయబడు మన యొక్క "వ్యక్తిత్వము"ను చూచినప్పుడు మనమెట్లు నిజమైన జీవితముతో గుర్తింపబడుదుమో చూపించుట.

**లేఖనము** : లూకా 12:13-23.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : గలిలయ (లూకా 13:1).

**సందర్భము** : దేవుని రాజ్యము యొక్క జీవితమును గూర్చి బోధించు సందర్భము.

**సమయము** : యేసు తన మూడున్నర సంవత్సరముల సువార్త ప్రకటన మరియు బోధించు పరిచర్యయందు విజయవంతముగా నుండెను. ఆయన చెప్పు దానిని వినుటకు వేలాదిగా ప్రజలు వచ్చుచుండిరి (లూకా 12:1). తరువాత యేసు "యెరూషలేము నకు ప్రయాణమై పోవు చుండెను", యోహాను తన సువార్తలో వరుస క్రమములో బెట్టిన అనేక సందర్భములలో ఇది ఒకటి కావచ్చును (లూకా 13:22).

**శ్రోతలు** : సాధారణ ప్రజలైయున్నారు, అయితే యెక్కువ మంది యేసు శిష్యులతో కూడా వుండిన గలిలయులైయుండిరి.

**ఉద్దేశము** : యేసు ఈ ఉపమానమును ఆయన ఒక వారసత్వ ఆస్తిని గూర్చిన సమస్యను పరిష్కరించమని కోరిన అభ్యర్థనకు ప్రత్యుత్తరముగా తెలియజేసెను. ఆయన ఈ భౌతిక సమస్యను "ప్రక్కత్రోవ పట్టించెను" మరియు వారి యొక్క ఆత్మ సంబంధమైన సమస్య వద్దకు వెళ్లెను. యేసు "మనుష్యుని ఆంతర్యమును ఎరిగినవాడు" (యోహాను 2:24) గనుక ఆయన ఆలాగున చేయగలిగెను. 15వ వచనము ఓనందు ఆయన సమస్యను తెలియజేసెను మరియు ఈ ఉపమానమును అందించుట ద్వారా ఆయన యొక్క సమాధాన మును సరళమైనదిగా చేసెను.

## ఉపోద్ఘాతము

ఒక క్రొత్త ఉత్పత్తి లేదా నాటక ప్రదర్శన (సినిమా) యొక్క మొదటి ప్రదర్శన ఉత్పత్తిదారులకు ఉద్వేగభరితమైన క్షణాలను కలుగజేయును. అది వారి యొక్క ఉత్పత్తిని గూర్చి అసలైన విలువ యొక్క మొదటి సంకేతమైయున్నది. వారు వారి యొక్క రంగములో ప్రవీణులైయున్నప్పటికీ, వారి యొక్క క్రొత్త ఉత్పత్తిని అంచనా వేయుటలో శక్తిహీనులైయున్నారు. వారు బాహ్యము నుండి అంతరములోనికి చూచి అంచనా వేయుపద్ధతిపై ఆధారపడవలెను. తరచుగా తెలియజేయు కారణము ఖచ్చితమైన మదింపువేయు (వెలకట్టు)నట్లు "వారు అత్యంత దగ్గరగానున్నారు."

మన జీవితముల యొక్క విలువను మదింపు వేయుటకు (వెలకట్టుటకు) మనము యత్నించునప్పుడు ఇటువంటి సమాంతరమైన సమస్యనే కలిగియున్నాము. మనలను గూర్చిన భవిష్యత్తు సంగతులను చెప్పుచున్నారని మనము భావించినప్పుడు ఇతరులు చెప్పుచున్నదానిని మనము ఎంతో శ్రద్ధగా ఆలకింతుము. మనము ఏ కొద్ది సమాచారమునైనను తెలసికొనునట్లు దొంగతనముగా నక్కి వంగి విందుము కూడాను. ఇతరులు మనలను గూర్చి భావించు దానిని బట్టి తప్పు ముగింపునకు వచ్చినప్పుడు మనము వారు తప్పుడు నిర్ణయాలు తీసుకొనునట్లు ఆతృతతో ఎదురుచూచెదము. కొన్ని సార్లు మనలను గూర్చిన చర్చనీయాంశము యేమాత్రము కాకపోయినప్పటికిని మనలను గూర్చి చర్చించుకొంటున్నారని మనము అభిప్రాయపడుదుము. ఇతరులు మనలను గూర్చి భావించుచున్న దానిపట్ల మన యొక్క ఈ ఆశక్తి మనలను భయ భ్రాంతులకు గురిచేయు ఆలోచనలతో నింపి వేయును. మనలను గూర్చిన అంచనా యందు ఇతరుల యొక్క అభిప్రాయములను మనము ఎందుకు వెదకవలెను? ఆ పని చేయుటకు మనకు మనము ఎంతో దగ్గరగానున్నామని మనము విశ్వసింతుము. ఇతరుల యొక్క అభిప్రాయములు మనకు కావలయును అయితే ప్రశ్న యేమిటనగా, మనము నిజముగా వారియొక్క నిర్ణయాలను విశ్వసించగలమా?

ఇది మన జీవితములను దృష్టించుట, గుర్తించుట మరియు విలువకట్టుట నుండి ఒక క్రొత్త ఉత్పత్తి మరియు నాటక ప్రదర్శన పద్ధతిని విలువకట్టుతో విభేదించు చున్నది. ఈ సంగతులన్నియు ప్రజలు ఎంత బాగుగా వివరింతురో అనుదానిపై ఆధారపడి సఫలత లేదా విఫలత వుండును (వెలుపట నుండి లోపలికి చూచుట). యేసు క్రైస్తవులకు లోపటి నుండి బైటకు చూచి వెలకట్టు పద్ధతిని ఉపయోగించవలెనని బోధించెను. మన నిజజీవితము యొక్క విలువలు ఇతరుల యొక్క అంగీకారముచే నిర్ణయింపబడవలదు. అది ఎంత ఎక్కువగా మన జీవితము "నిత్యజీవము"నందలి జీవమును కలిగియున్నదో అనుదానిచే విలువ కట్టబడవలెను. ఈ జీవమునకు గ్రీకు పదము జోయె (zoe). యోహాను 10:10,11 చూడుము. మనము నిత్యజీవమును (జోయె) (zoe) పొందునట్లు యేసు తన భౌతిక జీవితమును (సూఖే) (Psuche) అర్పించెను. జీవము (zoe) "మన"(self) నాణ్యతను గూర్చి తెలియజేయును.

యేసు ఈలాగు చెప్పెను, "మీరు ఏ విధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి, ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను." (లూకా 12:15). మన సమృద్ధితో మన నిజజీవితమును ఎంత సులువుగా మనము గందరగోళపడుట సాధ్యపడునో యేసు అర్థము చేసుకొనెను. ఈ పాఠమునందు,మన ఆస్థిపాస్తుల నుండి మరియు పదవీ అంతస్తుల నుండి మనలను మనము తొలగించు కొనుటచే మన నిజజీవితమునకు మనము ఎట్లు చేరుకొనగలమో చూడగలము. "వెర్రివాడైన ధనవంతుడు"ని గూర్చిన యేసుచెప్పిన ఉపమానమును మనము ఉపయోగించుకొందము. ఈ పాఠము ఆ ఉపమానమునకు వ్యాఖ్యానము కాదు. ఆయన చెప్పిన ఈ ఉపమానముతో దేవుని రాజ్యమునందలి జీవితమును గూర్చిన ప్రత్యేకమైన మరియు వివరణాత్మకమైన బోధనా పద్ధతి నుండి మనము వృద్ధి చేయ గలుగు అనేక పాఠములలో ఇది ఒక పాఠమైయున్నది.

## పాఠము

*అయితే దేవుడు - వెఱ్ఱివాడా, యీరాత్రి నీ ప్రాణమునడుగుచున్నారు. నీవు సిద్ధపరచినవి ఎవనివగునని అతనితో చెప్పెను. దేవునియెడల ధనవంతుడు కాక తనకొరకే సమకూర్చుకొనువాడు ఆలాగునననే యుండునని చెప్పెను. లూకా 12:20,21*

"నీ ప్రాణమునడుగుచున్నారు," అని దేవుడు మనతో చెప్పెడు సమయముపట్ల విశ్వాసముగల ప్రతి క్రైస్తవుడు శ్రద్ధగా ఆలోచించునట్లు ఇది చేయుచున్నది. మనము ఆ పిలుపును వినినప్పుడు లేదా ఆకాశములో యేసును చూచినప్పుడు భూసంబంధమైన ధనసంపదలు మనకు పనికిరావని మనము తెలసికొందము (మత్తయి 24:27). మనము "దేవునియెడల ధనవంతుడు"గా నుండవలెను, అయితే, అదే సమయంలో, భూమిపైన మన జీవితమునకు భౌతిక వస్తువులు అవసరమైయున్నవి. అందుచేత, క్రైస్తవులు తమ భౌతిక అవసరతలకు మరియు తమ భౌతిక ధనసంపదలకు మధ్య - తమ నిత్యావసర వస్తువులకు మరియు తమ ధనసంపదలకు మధ్యగల తేడాను గమనించుటలో గడ్డు పరిస్థితిని యెదుర్కొంటు న్నారు. వజ్రములు వ్యాపారస్తునకు మంచి సాధనములు; అయితే, అవి సాధారణముగా ధనసంపదల కొర్కై కూడబెట్టు కొనబడును. క్రైస్తవులు తమ ధన సంపదలను ఏలాగున దృష్టించవలెను మరియు ఉపయోగించవలెనో నిర్ణయించు కొనవలయును (1 తిమోతి 6:17-19). యాకోబు, ధనసంపదలు తమకు గుర్తింపుగాగల ప్రజల కొరకైన తీర్పు దృశ్యమును తెలియజేసెను. యాకోబు 5:1-6 చూడుము.

దేవునియందు మరియు మానవాళి కొరకైన ఆయన సంకల్పమునందువిశ్వాసము లేని వ్యక్తి సహజముగా ధనసంపదలపై ఆశక్తి కనుపరచును. దేవునితో కుమారత్వము తమ ముఖ్యమైన లక్ష్యముగా లేని ప్రజలు ఈ శరీరము తన మరణ ప్రక్రియ మొదలుపెట్టినప్పుడు రక్తమాంసములు గల తమ శరీరమునందు నివశించుటలో తీవ్రమైన సమస్యలను కలిగియుందురు. వారు తమయొక్క అసలైన గుర్తింపును తమయొక్క ఆస్తిపాస్తులు మరియు పదవీ అంతస్తుల నుండి వేరుచేయగల శక్తిహీనులు. అనేకమంది ప్రజలు "ఈ లోకమునందలి తమయొక్క స్థానము"నందు భద్రతను మరియు జీవమును ఇంకను కనుగొనుటకు ప్రత్నించుచునే చనిపోవుచున్నారు.

మన పాఠ్యభాగమునందలి ఉపమానమును యేసు చెప్పినప్పుడు క్రైస్తవులను గూర్చి యేసు ఆలోచిస్తూయుండి యుండవచ్చును. ఇది తన ఆత్మకొరకైన జీవితమును మరింత ధనవంతుడుగా రూపొందుట అందించునని ఆలోచించిన ధనవంతుని గూర్చినదైయున్నది. ఈ మనుష్యుడు తనకు కలిగిన సమృద్ధికి మరియు తన నిజ జీవితమునకు మధ్యగల తేడాను చూడకుండెను. దురాశ తనకు యజమా నుడాయెను ఎందుచేతననగా నిజజీవితమును అతడు గుర్తించలేదు. అతని సమయమును మరియు సామర్ధ్యమును "పెద్దగాదులు" భూమిపై కట్టుకొనుటకు వినియోగించెను. ఆయన యొక్క వాదన ఈ క్రింది విధముగా నున్నది:

*నా ప్రాణముతో - ప్రాణమా, అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది, సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందునను కొనెను. లూకా 12:19.*

ఇటువంటి ఆలోచనలు గల సమయంలో అతడు మరణ పిలుపును అందు కొనెను. అతని దురాశయందు, అతడు తన నిజజీవితమునకు మరియు తన ఆస్తిపాస్తులకు మధ్యగల తేడాను గుర్తించలేకపోయినప్పటికి - అతని భౌతిక మరణము "స్పష్టమైన" వర్గీకరణను తీసుకొని వచ్చెను. అతడు యేసు చెప్పిన ఉపమానమునుండి ప్రయోజనము పొందలేదు కాని మనము పొందగలము. యేసు ఈ ఉపమానమును ఒక అభ్యర్ధనకు ప్రత్యుత్తరముగా చెప్పెనని జ్ఞాపకముంచుకొనుము. ఆ అభ్యర్థన యేమిటనగా, "బోధకుడా, పిత్రార్జితములో నాకు పాలు పంచిపెట్టవలెనని నా సహో దరునితో చెప్పుము" లూకా 12:13. యేసు తన ఉపమానమునందు వినియోగించిన కథ కుటుంబ వారసత్వ ఆస్థిని విడచిపెట్టి వెళ్లిపోయిన ఒకనిని గూర్చిన నిజమైన వృత్తాంతమైయుండి యుండ వచ్చును.

అక్కడ చెప్పినట్లుగానే ఆలోచించుదము, ఎప్పుడును యేసు సమస్యను భౌతిక సంబంధమైన వైపునుండి పరిష్కరించుటకు ప్రయత్నించలేదు. ఈ క్రిందివిధముగా చెప్పినప్పుడు ఆయన అసలైన సమస్యపై దాడిచేసెను, "మీరు ఏ విధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి. ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను" (లూకా 12:15). అపొస్తలుడైన పౌలు తన పాపముల చిట్టాలో దురాశను విగ్రహారాధనగా ఎన్ని యెక్కువసార్లు ప్రస్తావించెనో గమనించుదము. 1 కొరింథీ. 5:11 మరియు ఎఫెసీ. 5:5 చూడుము. ఆస్థిగా ఒకదానిని మనము ఆశించి నప్పుడు మనము విగ్రహారాధికులమై పోవుటను గూర్చి యేసు హెచ్చరించెను.

క్రైస్తవులు తమ ఆస్థి పాస్తుల నుండి మరియు పదవీ అంతస్తుల నుండి తమ నిజ జీవితమును గుర్తించుటలో సమస్యలను కలిగియున్నప్పుడు, యేసు ఈ ఉపమానమునందు పేర్కొన్న "మరణ పరీక్ష"ను యత్నించవలసి యున్నది. మన మనస్సుల నుండి, ఉద్యోగమును బట్టి వున్న మన అంతస్తు నుండి, సమాజము నందున్న మన హోదా నుండి మరియు మనకుటుంబ హోదా నుండి కూడా మనలను మనము తొలగించుకొందము. అదేవిధముగా మనలను మనము సమస్త భూ సంబంధమైన ఆస్థిపాస్తుల నుండి తొలగించుకొందము, అవి యేవనగా, బ్యాంకు పుస్తకము, వాహనము, ఇల్లు మరియు మనము ధరించు వస్త్రముల నుండి కూడా తొలగించుకొందము. "వెర్రివాడు" పొందినటువంటి అదే పిలుపును మనమును కూడా పొందుదుమని మనమందరము భావించుదము. పిలుపువచ్చెను, మన దేహము మరణించినది! దేవుని దగ్గర నుండి వచ్చి మనముగా అభివృద్ధిచెందిన మన "ఆత్మ" మన దేహమును మరియు మన భౌతిక సంపదను ఇతరులకు విడచిపెట్టి వెళ్ళి పోయినది. ఇప్పుడు, మనము ఎవరము? మనము విడచివెళ్ళిపోయిన తరువాత మనకు చెందినదే మనమైయున్నాము. మనము ఆస్థిపాస్తులను పదవీ హోదాలను కలిగివుండము, కనీసము బ్రతికిన సంవత్సరములన్నియు యే శరీరముతో అయితే గుర్తించబడితిమో ఆ శరీరమును కూడా కలిగియుండము. మనము మెరుగు పరచు కొనుటకు కృషిచేసిన అద్దములోని దృశ్యము (శరీరము) మరియు అనేక సంవత్సరముల నుండి గుర్తింపు నొందిన దృశ్యము (శరీరము) అక్కడ వుండదు. మిగిలినది మన నిజ స్వరూపము - మన అంతరంగ పురుషుడు "నేను" - (2 కొరింథి 4:16). ఇప్పుడు దేవుడు చూచుచున్న వ్యక్తే మనమైయుందము. ఆయన మనలను చూచుచున్నట్టుగానే మనలను మనము చూచునట్లు మనకు సహాయము చేయుటకు యేసు ఈ ఉపమానము చెప్పెను.

> *అంతట ఆయన తన శిష్యులతో ఇట్లనెను-ఈ హేతువుచేత మీరు-ఏమి తిందుమో..! అని మీప్రాణము గూర్చియైనను, ఏమి ధరించు కొందుమో..! అని మీదేహమును గూర్చియైనను చింతింపకుడి. ఆహారము కంటే ప్రాణమును, వస్త్రముకంటే దేహమును గొప్పవికావా?*
>
> *లూకా 12:22,23.*

భౌతిక శరీరంతో ఉన్న వ్యక్తికి ఆహారము, వస్త్రము మరియు గూడు అవసరమని యేసు గుర్తించెను (మత్తయి 6:25, 26). అవి మన ఆత్మ - ప్రాణము (Psuche) (సూఖే)నకు అవసరమైన భాగమైయున్నవి. అయితే మన ఆత్మ -జీవము "వాటికంటే యెక్కువై"యున్నదని ఆయన చెప్పెను. అది మనము సరిగా గుర్తించు "దానికంటే" యెక్కువైయున్నది. ఇది మన శీలము మరియు వ్యక్తిత్వము యొక్క పరిధిలో వున్నది. యేసుక్రీస్తు సారూప్యములోనికి మనము మారవలసిన స్థాయి "దేవుని యెడల మన ధనము" యొక్క తదుపరి విలువతో చేర్చబడును. మన ధనము ఈ లోకమునందు దేవుని రాజ్యము మరియు దాని యొక్క మహిమను వృద్ధి చేయుటకు మనము చేయు పనులలో వాడబడవలెను. ఈ సందర్భములో అది యేమైయున్నదనగా, "అద్వితీయ దేవునివలన వచ్చు మెప్పును కోరక యొకనివలన ఒకడు మెప్పు పొందు చున్న మీరు ఏలాగున నమ్మగలరు?" అని యేసు అడిగినప్పుడు ఆయన యొక్క ఉద్దేశము (అర్థము) యేమైయున్నదో మనము అర్థము చేసుకోవలెను. (యోహాను 5:44).

మనము అక్షరార్థముగా మనలను మనము భౌతిక మరణమునకు గురిచేసుకొని, మరల వెనుకకు తీసుకొని రాలేము. అయితే మనము తిరిగిరాగలిగినట్లయిన, అది స్పష్టముగా మనకు భౌతికముగా అవసరమైనవాటికి మరియు మన జీవితంలలో మనము కూడబెట్టు ధనసంపదకు మధ్య వ్యత్యాసమును తెలసికొనునట్లు సహాయము చేయును. విస్తారమైన ధన సంపదలను కూడబెట్టుకొనుటకుప్రారంభించిన క్రైస్తవులు తాము దురాశచే జయింపబడకుండునట్లు జాగ్రత్తగా నుండవలెను. దేవుని యొక్క కుమారత్వపు కార్యక్రమము యొక్క స్పష్టమైన దృష్టి మనకు లేదనుటకు ఇది స్పష్టమైన సంకేతమై యున్నది. అవగాహన విశ్వాసమునకు ముందునడచును. దేవుని కుమారులుగా నిత్యత్వమునందు మనలను మనము చూచుకొనుట మరియు ఈ లోకము నందు ధనసంపదలను కూడబెట్టుకొను దురాశను కూడా కలిగియుండునట్లు మనలను మనము చూచుకొనుట సాధ్యపడదు.

దేవునితో సరిగా గుర్తించబడకుండా మన అసలైన జీవితమును గుర్తించుట అసాధ్యము. మనము కాలమునకు నిత్యత్వమును జతచేయవలసియున్నది. మనము మన భౌతిక పరిధికి ఆత్మీయపరిధిని జతచేయవలసియున్నది. అప్పుడు జీవితము ఆహారము కంటే ఎంతో ఎక్కువగానుండును మరియు వస్త్రము కంటే శరీరము ఎక్కువగా నుండును. మన అసలైన జీవితము మన హృదయము, మనస్సులయొక్క భాగమైయున్నది. అక్కడ యేసు తన నూతన నిబంధన నియమాలను వ్రాయునట్లు చేయవలెను (హెబ్రీ. 8:10). ఇది అంతయు యేసుక్రీస్తు సారూప్యతకు మార్పుచెందు మన అంతరంగ వ్యక్తియైయున్నది (రోమా 8:29). మన నిత్యత్వపు శరీరము ఆయనవలె నుండును (1 యోహాను 3:1-3).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఒక క్రొత్త ఉత్పత్తి యొక్క వాస్తవ విలువను ఉత్పత్తిదారులు ఎప్పుడు గ్రహింతురు?
2. మన జీవితము యొక్క విలువను మదింపు వేయుటకు మనము యత్నించి నప్పుడు మనము యెదుర్కొను ఒక సమస్య యేమైయున్నది?

3. మన జీవితమును విలువకట్టు పద్ధతి ఒక ఉత్పాదకుడు విలువకట్టు పద్ధతి కంటే ఎట్లు విభిన్నమైయున్నది?

4. మన జీవితముల యొక్క వాస్తవ విలువను నిర్ణయించుట కొరకైన మంచి పరీక్ష యేమైయున్నది?

5. మన పాఠ్యాంశము ఉపమానము యొక్క ముఖ్యమైన అంశము యేమైయున్నది?

6. మనకు భౌతిక వస్తువుల అవసరతయున్నది గనుక క్రైస్తవులు యెదుర్కొను సమస్య యేమైయున్నది?

7. దేవునితో కుమారత్వమును కలిగియుండుట తమయొక్క ముఖ్యమైన లక్ష్యముగా కలిగియుండని ప్రజలు కలిగియుండు సమస్యలు యేమైయున్నవి?

8. మన ఆస్థిపాస్తులకు మరియు మన నిజజీవితమునకు మధ్యగల తేడాను తెలియజేయుటకు వ్యవసాయదారుని యొక్క మరణము ఒక మాదిరిగా మనకు ఎట్లు అనుగ్రహించబడెను?

9. మరణముచే జీవితము నందలి ఆస్థిపాస్తుల నుండి పదవీ హోదాల నుండి నీవు తీసివేయబడితే నీకు మిగిలినది యేమివుండును (నీవు యేమి కలిగి యుందువు)?

10. క్రైస్తవులు భూమిపై ఆస్థిపాస్తులను కూర్చుకొనుటకు ప్రారంభించినప్పుడు ప్రమాదము యేమైయున్నది?